AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
మంగళవారం 22, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 178 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# చారిత్రక స్నేహంగా తెలంగాణ... జపాన్





- తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు
- ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలు పంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు.

వివరాలు 8లో..

# పసుపు బోర్డు ఘనత మాదే

- బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం
- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా
- ప్రాణహిత చేవెళ్ల చేపట్టి వుంటే నిజామాబాద్‌కు నీరందేది
- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రి ఉత్తమ్
- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల



వివరాలు 2లో..

పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# పదేళ్లలో ఉద్యోగాలు లేవు

- గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి
- మధిర జాబ్ మేళాలో డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.



వివరాలు 2లో..

పేజీ 2



## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
సంతాపం తెలిపిన ప్రపంచ నేతలు
ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



పేజీ 2

## మజ్లిస్ కోసమే పోటీకి బిఆర్ఎస్ దూరం

కిషన్ రెడ్డి విమర్శలు



పేజీ 2

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

ఉట్నూరు కేసు కొట్టివేత



## అంబేద్కర్ అందరివాడు

కొందరికే పరిమితం చేయడం తగదు
కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

2

పేజీ 4



## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టుల మృతి

రాంచీ, అక్షిత ప్రతినిధి : జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు.

# పదేళ్లలో ఉద్యోగాలు లేవు

### గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి

### మధిర జాబ్ మేళాలో డిప్యూటీ సీఎం భట్టి





**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటు-ంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు- రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటు-ంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలని అన్నారు.

# మజ్లిస్ కోసమే పోటీకి బిఆర్ఎస్ దూరం

### ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి

### మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కెసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి. మజ్లిస్ పార్టీ మోచేతి నీళు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు- వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ- పడుతాయి. ఇప్పటికే హైదరాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# పసుపుబోర్డు ఘనత మాదే

### బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం

### కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా

### ప్రాణహిత చేవెళ్ల చేపట్టి వుంటే నిజామాబాద్‌కు నీరందేది

### నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రిఉత్తమ్

### పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు





తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎందుకూ పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు- ఖర్చు చేసి వృథా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

### ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

# అంబేడ్కర్ అందరివాడు...

### కొందరికే పరిమితం చేయడం తగదు

### కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

: అంబేద్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

### ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల

### సంతాపం తెలిపిన ప్రపంచ నేతలు

### ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనెడిక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు.

# అనేక అనుమానాలకు తావిస్తున్న నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఉద్యోగ నియామకాలు

### ఇంత కాలంగా ఇంకా ఎవరి కోసం ఎదురు చూపులు,ఈ ఆలస్యం వెనుక ఉన్నదేవరో లాభనష్టాల బేరీజు వేసుకుంటున్న ఆశావాహులు

**అక్షిత ప్రతినిధి :**



వరంగల్ జిల్లా నర్సంపేటలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆది నుంచి అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆ కళాశాలలో లో పోరుగు సేవలు ద్వారా నియమిస్తున్న సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు ల్యాబ్ టెక్నీషియన్లు జిఎన్ఎమ్ లు సబ్ స్టాఫ్ అందరు కూడా పోరుగు సేవలనుండి నియమిస్తున్నారని దాంట్లో అర్హత అనుభవం వదిలేసి పైరవీలు పైకానికే ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన మెడికల్ కళాశాలలో దాదాపు అన్ని కళాశాలలో నియామకాలు జరిగినప్పటికీ నర్సంపేటలో ఏర్పాటుచేసిన మెడికల్ కళాశాలలో నేటి వరకు కూడా నియామకాలు చేపట్టకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న ఆర్జీదారులు డబ్బులు పెట్టి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు నియాకాలు ఎప్పుడు చేపడతారని ఆవేదనతో అసహనంతో ఎదురుచూస్తున్నారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి గతంలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీకి కేటాయించారు కానీ ఆ ఏజెన్సీపై ఫిర్యాదులు రావడంతో దానిని రద్దుచేసి కొత్త ఏజెన్సీకి ప్రస్తుత అధికార పార్టీకి అనుకూలంగా ఉండే ఏజెన్సీకి కట్టబెట్టి తమ అనుయాయాలకు ఉద్యోగాలు అంటగట్టేందుకు అధికార పార్టీ పైరవీకారులు కంకణ బద్ధులై ఎదురుచూస్తున్నట్టు ఉద్యోగం కోసం అప్లై చేసుకున్న ఒక ఉద్యోగానికి వందమంది వరకు అప్లై చేసుకోగా వారిని మెరిట్ ప్రాతిపదికన కాకుండా డబ్బుల మెరిట్ అధికార మెరిట్ అండదండల మెరిట్ చూస్తూ జిల్లా అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఉద్యోగ నియామకాల్లో ఆలస్యం చేస్తున్నారని అర్హత ఉండి అప్లై చేసుకున్న వారు అర్హత లేక డబ్బులిచ్చుకున్న వారు చాటుగా ఆరోపిస్తున్నారు ఈ విషయమై జాతీయ తెలుగు దినపత్రిక అక్షిత ఆర్జీదారులను ఆశావాహులను వివరణ కోరగా లబోదిబోమంటున్నారు అధికారులను అడుగగా పై అధికారుల ఆదేశానుసారం తాము నియమకాలు చేపడతామని అంటున్నారు పై అధికారులు స్పందించమని అడిగితే స్థానిక జిల్లా యంత్రాంగం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సెలక్షన్ కమిటీ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో ముడిపడి ఉంటదని అంటున్నారు ఇప్పటికైనా నియామకాలు అర్హులకు చేపట్టి పారదర్శకత జవాబుదారీతనం విశ్వసనీయతకు పట్టం కట్టాలి.

## సిపిఐ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నిక.



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల తొండ గ్రామ%శీ%లో సిపిఐ మహాసభ కామ్రేడ్ కనుక అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ కు ఎల్లంల యాదగిరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రజెండా ఎగరవేసి మహాసభను ప్రారంభించారు. గత మూడు సంవత్సరాల గ్రామ శాఖ నిర్వహించిన పోరాట కార్యక్రమాలు శాఖ కార్యదర్శి అశోక్ వివరించారు. తర్వాత చేసిన తీర్మానాన్ని సభ్యులందరూ ఆమోదించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లముల యాదగిరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు విద్య,ఉద్యోగం, వైద్యం తప్పనిసరి చేయాలని, ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలందరికీ మంజూరు చేయాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా తిపిరాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ఎల్లంల కొమురెల్లి , కార్యవర్గ సభ్యులుగా ఎండి ఇక్బాల్, కనుక అశోక్, పోరెళ్ళ వెంకన్న, జంపాల మల్లయ్య, జంపాల శీను తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్నిక, జిల్లా కార్యవర్గ సభ్యులు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనేలా చేస్తున్న వరంగల్ గుట్టకింది సీ,కే, ఎం దవాఖాన లంచాల మయంగా మారింది


### ఎలుకలు దుర్వాసన ఫ్యాన్లు పని చేయవు అన్నిటికీ ఒక రేటు

### పారిశుధ్యం నిల్ బాత్రూం,టాయ్లెట్ బయటికి డబ్బులు ఇచ్చి వెళ్ళాలి

### స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**






నేను రాను బిడ్డో సర్కారు దావకానకు అని గత 30-40 సంవత్సరాల కింద వచ్చిన ఒక సినిమాలో పాట మాదిరిగానే ప్రస్తుత పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి. వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి పెద్దదిక్కైనా సి,కే,ఎం ప్రసూతి దావకాన ఈరోజు తన సేవలను లంచాలకు నిలయంగా మార్చింది.సీకేఎం ప్రసూతి దావఖానాలో పారిశుద్ధ్య నిర్వహణ







హాస్పిటల్ వాతావరణం వేసవి కావడం వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ వేడిని గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు నరకం చూపిస్తుంది. ఈ విషయమై అనేక మార్లు ఆసుపత్రి వర్గాలకు జిల్లా కలెక్టర్ కు రాష్ట్రమంత్రికి ఎన్నిసార్లు విన్నవించిన సమస్యగానే ఉంటుంది కానీ పరిష్కారం రావడం లేదు. ఇందులో సేవలందిస్తున్న వైద్యుల విషయంలో కొంత మానవత్వం ఉన్నప్పటికీ సబ్ స్టాఫ్ అందరు కూడా ఆసుపత్రికి వచ్చే పేషంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతూ డబ్బులు ఇవ్వనిదే సేవలు చేయమని తెగేసి చెప్పేస్తున్నారు అదేంటి అని అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ తీవ్ర పదజాలంతో పేషంట్ల అటెండెంట్ లతో వ్యవహరిస్తూ అబ్బాయి పుడితే 1500 నుంచి 3000 అమ్మాయి పుడితే 1000 నుంచి 2000 తీసుకుంటూ ( ఇస్తేనే పిల్లలను ఇస్తాము) అంటూ అదనంగా క్లీన్ చేస్తున్న వాళ్లు డ్రెస్ వేస్తున్న వాళ్ళు ఆపరేషన్ థియేటర్ నుంచి జనరల్ వార్డ్ కి షిఫ్ట్ చేసే క్రమంలో సేవలందిస్తున్న వారు ఇలా ఏ సేవ చేసిన డబ్బులు ఉంటేనే పని జరుగుతుంది డబ్బులు ఇవ్వకుంటే చిత్కారాలు అవమానాలు బూతు మాటలు ఎవరికోసమోచ్చారు మా కోసమా,అది చేసుకునేటప్పుడు తెలియదా అంటూ తీవ్ర దుర్భాషలాడుతూ ఒక్కొక్కసారి పేషంట్లను పరీక్షల నిమిత్తం అవతలికి పంపిస్తున్నారు డబ్బులు ఖర్చు పెట్టిస్తున్నారు డాక్టర్లు అందుబాటులో లేరని తెగేసి చెప్పేస్తున్నారు ఇప్పటికైనా తూర్పు నియోజకవర్గంలో ఉన్న మంత్రి కొండ సురేఖ జిల్లా కలెక్టర్ గా ఉన్న వైద్యురాలు సత్య శారద ఈ విషయమై తక్షణమే స్పందించి ఆసుపత్రిని క్రమ పద్ధతిలో నడిచేలా విశ్వసనీయత పెరిగేలా చర్యలు చేపట్టాలని పేద రోగులు కోరుతున్నారు. ఇటీవల ఎస్సార్ నగర్ ఎన్టీఆర్ నగర్ లకు చెందిన బాలింతలు ఆసుపత్రి నిర్లక్ష్యం తో ఎదుర్కొన్నటువంటి సమస్యను ఆసుపత్రిలో జరిగిన సంఘటనలు జిల్లా కలెక్టర్, మంత్రి, దృష్టి కూడా తీసుకువెళ్లగా వారు ప్రైవేటు దవాఖానను ఆశ్రయించగా జిల్లా కలెక్టర్ హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ప్రసూతి వైద్యశాలకు తరలించి వైద్యం చేపించినట్లు సమాచారం ఇటువంటి సంఘటనలు అనేకం ఇక్కడ చోటుచేసుకుంటున్నాయి. దవాఖానలో పారిశుద్ధ్యం లోపించి పక్కనే ఎలుకలు తాండవమాడుతున్నాయి చనిపోయిన ఎలుకల దుర్గంధం టాయిలెట్లు సక్రమంగా లేక స్నానాల గదులు పనిచేయక బయటకు వెళితే 20 రూపాయల నుంచి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు 40 రూపాయలు తీసుకొని స్నానానికి బాకెట్ నీళ్లు ఇస్తున్నారు.పేద రోగులు వస్తున్న ఈ దవఖానకు ఈ రకమైన సవతులు లేకుండా చేస్తున్న దవఖాన పాలకులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం అందరూ స్పందించి పేదలకు అతి పెద్దదిక్కుగా ఉన్న సికేఎం ప్రభుత్వ ప్రసూతి దవాఖానను మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నవజాత శిశువులను సైతం బాక్సుల్లో పెట్టే క్రమంలో దురుసుగా ప్రవర్తిస్తూ దాంట్లో కూడా చార్జీలు వసూలు చేస్తున్నారు ఫ్యాన్లు లేక ఉన్నా పని చేయక పేషెంట్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవి కావడం వల్ల వేడి తీవ్రత ఎక్కువగా ఉండి బాలింతలు గర్భిణీలు శిశువులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు జిల్లా కలెక్టర్ మంత్రివర్యులు స్పందించి రోగులకు సేవలు అందించే విషయం మానవీయ కోణం ఉండేలా చూడాలని దూర తీరాల నుండి వస్తున్న పేద రోగులు వేడుకుంటున్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### మాజీ సర్పంచ్ ఎర్నెని బాబు.







**కోదాడ అక్షిత ప్రతినిధి**

వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షంతో కోదాడ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నెని వెంకటరత్నం బాబు కుసుమ అన్నారు సోమవారం వారి నివాసంలో అత్యంత వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని, శ్రీ లక్ష్మి నరసింహ సహిత సుదర్శన హెూమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నెని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నెని కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని సీ,ఎం చిత్ర పటానికి మొరపెట్టుకున్న పార్ట్ టైం అధ్యాపకులు

**వరంగల్, అక్షిత బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని సి,ఎం.కు మొర వినండి అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించామని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు తెలియజేసినారు. కేయూ పరిపాలనా భవనం ఎదుట ముఖ్యమంత్రి మా మొర విని మా సమస్యలను పరిష్కరించాలని ఫోటోకి విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో అతి తక్కువ వేతనాలకి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నమని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పట్ల ఇప్పటివరకు ఏ సి,ఎం స్పందించలేదు కాబట్టి మీరైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అదేవిధంగా అధ్యాపక నియామకాలలో కూడా ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యాపకులకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు. సమస్యలను సి,ఎం దృష్టికి తీసుకుపోవటానికి అపాయింట్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్ట్ టైమ్ అధ్యాపకులు పాల్గొన్నారు.




## మీనాక్షి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం విజయవంతం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం -మీనాక్షి కంటి హాస్పిటల్ డాక్టర్ కే శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి బొద్రాయి దగ్గర గవర్నమెంట్ హైస్కూల్ నందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఉచితంగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. అతి తక్కువ ధరలకే సైట్ అద్దాలు అందజేశారు.ఈ పరీక్షలు ద్వారా ఎవరైనా కంటి శుక్లాం ఆపరేషన్ అవసరం పడినట్లయితే వారిని తమ హాస్పిటల్ నందు అది తక్కువ ధరలకే ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉచిత కంటి పరీక్షలకు మీనాక్షి కంటి హాస్పిటల్ అర్థమెటిస్ట్ డా. ధనరాజ్ డాక్టర్ జక్కంపూడి లిఖిత గెల్లా జగన్ మోహన్ రావు అనంత సత్యనారాయణ గ్రామ పెద్దలు కాసాని నాగేశ్వరావు అంజని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# సుప్రీం కోర్టుపై అన్యాయ యుద్ధం

**తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన పది బిల్లులను తొక్కిపట్టిన నేపథ్యంలో రాజ్యాంగ సమాఖ్యను సంరక్షించేలా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆ తర్వాత కొత్త వక్ఫ్ చట్టం మైనార్టీల హక్కులకు భంగం కలిగించకుండా అత్యున్నత న్యాయస్థానం తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసి విచారణ కొనసాగిస్తున్నది. కేంద్రం అభ్యర్థన మేరకు దానిపై స్టే ఇవ్వకుండా ఆగింది. భారత రాజ్యాంగ మూలసూత్రాలుగా పేర్కొనబడే ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్యతత్వం, సామాజిక న్యాయం దిశలో సుప్రీంకోర్టు ఈ విధంగా కొన్ని కీలకమైన అడుగులు వేస్తున్నదని సంతోషిస్తున్న సమయంలోనే సాక్షాత్తు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ సుప్రీంకోర్టుపైన అనూహ్యమైన రీతిలో దాడి చేయటం దిగ్భ్రాంతి కలిగించవచ్చు. కానీ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని బలపరచడంలోనూ ఆరెస్సెస్‌కు విధేయత చాటుకోవడంలోనూ ధన్‌కర్ అత్యుత్సాహం చూస్తున్న వాళ్లకు ఇదేమీ ఆశ్చర్యం కలిగించదు. న్యాయ వ్యవస్థపై ఆయన దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు కూడా. సమయం, సందర్భం లేకుండా నిరంతరం బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయడం ఆయనకు పరిపాటిగా మారింది. రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని నిర్వచించడంలో సుప్రీంకోర్టుకు గల హక్కును గతంలోనే ఆయన సభ సాక్షిగా సవాలు చేశారు.**




రాజ్యాంగం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హక్కును ప్రభుత్వంతో అంటే కార్యనిర్వాహక వర్గంతో ఘర్షణగా ఆయన చిత్రిస్తుంటారు. ప్రగతిశీల కోణంలో వ్యవస్థల పాత్రను చర్చించడం వేరు. ఆ విధంగా చూసినప్పుడు మనం న్యాయ వ్యవస్థలో సంస్కరణలు రావాలని చెప్పొచ్చు. కానీ పాలకపక్ష నిరంకుశ పోకడలను సమర్థించడం కోసం న్యాయ వ్యవస్థపై దాడి చేయడం, కేంద్రానికి లోబడి వ్యవహరించాలని చెప్పడం అందుకు విరుద్ధం. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు తగలబడ్డాయన్న కథనాల నేపథ్యంలో ఈ రెండు అంశాలను కలగలిపి రెండు రకాలుగా మాట్లాడ్డం మనం చూశాం (ఏప్రిల్ 3 ప్రజాశక్తిలో ఈ రచయిత వ్యాసం). అప్పుడు కూడా చెలరేగిపోయిన ధన్‌కర్ పైత్యం ఇప్పుడీ సందర్భంలో మరీ పరాకాష్టకు చేరింది.

### రాష్ట్రపతి అతీతమా?

రాష్ట్ర ప్రభుత్వ శాసనసభలు ఆమోదించిన తీర్మానాలపై అంగీకార ముద్ర వేయటానికి గవర్నర్లు అనిశ్చితమైన అంతులేని ఎడతెగని జాప్యం చేయడం రాజ్యాంగం 200 అధికరణం ప్రకారం చెల్లుబాటు కాదని మాత్రమే సుప్రీంకోర్టు చెప్పింది. కాలవ్యవధి అంటూ పేర్కొనడం తప్పనిసరిగా పాటించాల్సిన న్యాయ సూత్రం. ఈ వ్యవహారం రాష్ట్రపతితో కూడా ముడివడి ఉన్నందున ఆయన కూడా ఒక కాలవ్యవధి పాటించాలని మాత్రమే సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. అంతేకానీ ఆమోదం తిరస్కారంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. రాజ్యాంగపరమైన సందేహాలపై సంప్రదింపులకు తమ సేవలు అందుబాటులో ఉంటాయని కూడా చెప్పింది. ఇది రాష్ట్రపతికి గౌరవం తప్ప తక్కువ చేయటం కాదు. ఉపరాష్ట్రపతి స్థాయిలోని వ్యక్తి దీన్ని రాష్ట్రపతికి ఆదేశించడం అని చెప్పడం నిజంగా అర్థరహితం. తెలంగాణ ఎమ్మెల్యేల కండువా మార్పు కేసుపై విచారణ సందర్భంలోనే సుప్రీంకోర్టు తమకు ఏ పదవిలో వారికైనా సూచనలు చేసే అధికారం ఉందని పేర్కొంది. అయితే రాష్ట్రపతిని కూడా ఆదేశిస్తారా అని అప్పుడే కొంతమంది సన్నాయి నొక్కులు నొక్కారు. ఆ మాటల లోతు పాతులు ఏమిటో గవర్నర్ల కేసు తీర్పుతో స్పష్టమైంది. వ్యవస్థల మధ్య ఘర్షణ మంచిది కాదని సూక్తులు మాట్లాడే ముందు అసలు సమస్య కోణాలు ఏమిటో పరిశీలించటం అవసరం. కేంద్రం ఏకపక్ష వైఖరితో రాష్ట్రాల హక్కులను అధికారాలను వనరులను కాలరాస్తున్నప్పుడు కాపాడవలసిన బాధ్యత సుప్రీంకోర్టుదే కదా. తమిళనాడు తర్వాత కేరళ కేసు మే 13న విచారణకు వస్తుందంటే సుప్రీంకోర్టు చెప్పకుండానే ధన్‌కర్ వీరంగానికి బ్రేకులు వేస్తున్నది అన్నమాట. ఆ మాటకొస్తే భారత ఉపరాష్ట్రపతి పదవి లాంచన ప్రాయమైనదని అందరికీ తెలుసు. సాధారణ పరిస్థితులలో ఉపరాష్ట్రపతికి రాజ్యసభకు అధ్యక్షత వహించటం మినహా వేరే పెద్ద బాధ్యతలేమీ రాజ్యాంగం అప్పగించింది లేదు. కనుక ధన్‌కర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తగానే ఈ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. నిజానికి రాజ్యాంగం 74వ అధికరణం ప్రకారం రాష్ట్రపతి కేంద్ర మంత్రివర్గ సిఫార్సులపైనే నిర్ణయం తీసుకోవాల్సి వుంటుంది. రాజ్యాంగం 361వ అధికరణం రాష్ట్రపతికీ, గవర్నర్లకూ కోర్టులలో విచారణ అభిశంసన నుంచి మినహాయింపునిస్తున్న మాట నిజమే. అయితే వారు రాజ్యాంగానికి అతీతులని కాదు. రాష్ట్రపతి పాలన విధించే విషయంలో సుప్రీంకోర్టు 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో నిర్దేశాలు జారీ చేయడం తెలిసిందే. మరణశిక్ష రద్దు కోసం పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్లపై రాష్ట్రపతి మూడు మాసాల లోపు నిర్ణయం తీసుకోవాలని గతంలో కూడా సుప్రీంకోర్టు గడువు పెట్టింది. కనుక ఇదేదో కొత్తగా జరిగినట్టు వాపోవడం రెచ్చిపోవడం దేనికి? రాజ్యాంగం 143వ అధికరణం కింద రాష్ట్రపతి ఏదైనా అంశంపై సుప్రీంకోర్టు అభిప్రాయాలు కోరడం జరుగుతుంది. గతంలో బాబ్రీ మసీదు/రామ జన్మభూమి వివాదం ఆ విధంగానే కోర్టుకు నివేదించారు కూడా. రాజ్యాంగం 145(3) అధికరణం ప్రకారం ఏదైనా అంశం చట్టం రాజ్యాంగబద్ధమా కాదా అని నిర్ణయించాల్సింది అంతిమంగా చెప్పాల్సింది, చెప్పగలిగింది సుప్రీంకోర్టు మాత్రమే.

### నిరసన ధ్వనులు

సహజంగానే సుప్రీంకోర్టుపై ధన్‌కర్ యుద్ధంపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రముఖ న్యాయవాది రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ సుప్రీం కోర్టు బాధ్యతలపై ఇది దాడి చేయడమేనన్నారు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు లోక్‌సభ మాజీ కార్యదర్శి పి.డి.టి. ఆచారి న్యాయస్థానం చెప్పిన దాంట్లో అసలు పొరపాటు ఏమీ లేదని స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి ఉన్నత పదవికి సంబంధించిన రాజ్యాంగ మర్యాదలను అతిక్రమించారనీ, గతంలోను ఇలా జరిగిందని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' సంపాదకీయం గుర్తు చేసింది. అత్యున్నత న్యాయస్థానాన్ని సూపర్ పార్లమెంట్‌గా మారిపోయిందని ఎగతాళి చేయడం సరైనదేనా?

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

## ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు

## సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది



కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో గోపీరామ్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ్మడపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన అర్జుల సుధాకర్ రెడ్డి, వెంకట రాం రెడ్డిలు, తమ 5 ఎకరాల 15 గుంటల భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయుట కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. పెద్దరాంచర్ల గ్రామం, జనగామ మండలానికి చెందిన ఏ సమత, తమది నిరుపేద కుటుంబం అని, సొంత ఇల్లు లేదని, అద్దెకు ఉంటూ కూలి పని చేసుకుంటున్నామని, గతంలో ప్రజాపాలనలో అభ్యర్థన పెట్టుకోవడం జరిగిందని, 300 గజాల ఖాళీ స్థలం ఉందని, ఈ మేరకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు మంజూరు చేయగలరని దరఖాస్తు చేసియున్నారు. వంగాలపల్లి గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన అరూరి స్వామి, తన ఎకరం భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని, ఆ భూమిపై హక్కు కల్పించి, పాస్ బుక్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు. చౌడారం గ్రామం, జనగామ మండలానికి చెందిన ముక్క ప్రభాకర్, సర్వే నంబర్





128లో గల తమ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ఆపుట గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఛాగల్ గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన ఆకుల ఎల్లమ్మ, తాను నిరుపేద కుటుంబానికి చెందిందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుట కోరుతూ అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (61) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేఅవుట్ ల క్రమబద్ధీకరణకు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉందని, ప్రజలు దీని కింద అందించే 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియలో వేగం పెంచాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఈ నెల 24 వరకు చివరి గడువు కలదని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి ఆమె పాల్గొన్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి అధికారులు తోపాటు ఎమ్మెల్యే, ప్రజలు రైతులు భూభారతి ప్లకార్డులతో రైతు వేదిక




వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని భూభారతి ద్వారా ప్రజలు తమ భూ సమస్యలకు సత్వర పరిష్కారం జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణి లో రైతుల భూ సమస్యలను పరిష్కరించే అధికారం అధికారులకు లేకుండ పోయిందని ప్రస్తుతం భూభారతి పోర్టల్ ద్వారా అధికారులకు సమస్యలను పరిష్కరించే అవకాశం కలుగుతుందన్నారు. మూడు అంచెలలో కచ్చితంగా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అంతకు మించి జటిలమైన సమస్యలకు రైతులు కోర్టును ఆశ్రయించవచ్చని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రతి గ్రామంలో భూ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ధరణి వల్ల ఎంతో మంది రైతులు ఇబ్బంది పడ్డారని ఇచ్చిన హామీ ప్రకారం ధరణిని మార్చి భూభారతిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా ఎంతో మంది రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూభారతి ఉపయోగపడుతుందన్నారు రైతులు భూభారతి పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ఆ ఇద్దరిని కొనాల్సింది..

## రాజస్థాన్‌కు బిగ్ షాక్..

### కీలక మ్యాచ్‌కు శాంసన్ దూరం..!

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో చేతికందిన మ్యాచుల్లో ఓడిపోతున్న రాజస్థాన్ రాయల్స్ కు పెద్ద షాక్. గాయంతో బాధ పడుతున్న కెప్టెన్ సంజూ శాంసన్( మరో మ్యాచ్‌కూ దూరం కానున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగే కీలక పోరులో సంజూ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. అదే జరిగితే.. రాజస్థాన్ టాపార్డర్‌లో బలం తగ్గినట్టే. ఆర్సీబీతో మ్యాచ్‌కు శాంసన్ ఆరోగ్య పరిస్థితిపై ఆర్ఆర్ ఫ్రాంచైజీ ఓ ప్రకటన విడుదల చేసింది. 'కెప్టెన్ సంజూ శాంసన్ కోలుకుంటున్నాడు. ప్రస్తుతం అతడు రాజస్థాన్ వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. అయితే.. సంజూ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కొన్ని రోజులు ప్రయాణాలు చేయకూడదని డాక్టర్లు సూచించారు. దాంతో, చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో జరిగే మ్యాచ్ కోసం అతడు జట్టుతో పాటు బెంగళూరుకు వెళ్లడం లేదు. ఒకరకంగా ఇది మాకు పెద్ద ఎదురుదెబ్బ. శాంసన్ రోజు రోజుకు మెరుగవుతున్నాడు. త్వరలోనే అతడు టీమ్‌తో కలుస్తాడని ఆశిస్తున్నాం' అని రాజస్థాన్ యాజమాన్యం తెలిపింది.



## వేలంలో సీఎస్కే చేసిన పొరపాట్లు ఇవే..!

**అక్షిత ప్రతినిధి :**

2025 : ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చతికిలపడుతోంది. 8 మ్యాచుల్లో రెండు రెండు విజయాలతో అట్టడుగున నిలిచింది. మ్యాచ్ విన్నర్‌లా నిలిచే ఆటగాడు ఒక్కరు కూడా సీఎస్కే స్క్వాడ్‌లో కనిపించడం లేదు. వాంఖడేలో ముంబై ఇండియన్స్ చేతిలో ధోనీ సేన చిత్తుగా ఓడిన నేపథ్యంలో ఆ జట్టు మాజీ ఆటగాడు సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నవంబర్‌లో జరిగిన మెగా వేలంలో అత్యుత్తమ క్రికెటర్లను కొని ఉంటే సీఎస్కే పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉండేదని రైనా అభిప్రాయపడ్డాడు. ఐదుసార్లు ఐపీఎల్ విజేతగా నిలిచిన సూపర్ కింగ్స్ జట్టు 18వ ఎడిషన్‌లో తేలిపోతోంది. స్వల్ప లక్ష్యాలను ఛేదించలేక.. భారీ స్కోర్లు చేయలేక అల్లాడుతోంది. దాంతో, ఆ జట్టుకు సుదీర్ఘ కాలం ఆడిన సురేశ్ రైనా వేలంలో చెన్నై యాజమాన్యం చేసిన పొరపాట్లను ప్రస్తావించాడు. 'నిరుడు దుబాయ్‌లో జరిగిన వేలంలో సీఎస్కే టీమ్ తెలివిగా వ్యవహరించలేదు. ఎంతోమంది ప్రతిభావంతులను వదిలేసింది. కుర్రాడు ప్రియాన్ష్ ఆర్య ను కొనాల్సింది. అంతేకాదు శ్రేయాస్ అయ్యర్( , రిషభ్ పంత్, కేఎల్ రాహుల్.. వంటి అత్యుత్తమ ఆటగాళ్లను ఒకరిద్దరిని అయినా కొనాల్సింది. వేలంలో వీళ్లను సొంతం చేసుకొని ఉంటే 18వ ఎడిషన్‌లో చెన్నై ఆట మరోలా ఉండేది' అని రైనా కామెంటరీ బాక్స్‌లో వెల్లడించాడు.







# పాలసీ సరే.. మార్గదర్శకాలేవి!

## 6 నెలలు దాటినా అమలుకాని ఎంఎస్ఎంఈ విధానం సందిగ్ధంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**


రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు) పాలసీని తేవడంలో చూపిన శ్రద్ధ.. దాన్ని అమలు చేయడంలో మాత్రం చూపడం లేదు. ఎంఎస్ఎంఈ–2024 విధానాన్ని ప్రవేశపెట్టి 6 నెలలు దాటినా దాని మార్గదర్శకాలు ఇంకా విడుదల చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. దాదాపు ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ వస్తున్నదని రేవంత్ సర్కారు ప్రచారం చేయడంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు దీని కోసం నెలల తరబడి ఎదురుచూశారు. అయితే పాలసీని తెచ్చి ఆరు నెలలు దాటినా ఇంతవరకు మార్గదర్శకాలు ఇవ్వకపోవడంతో ఇంకా ఎదురుచూపులు తప్పడం లేదు. మార్గదర్శకాలు వచ్చేదాకా దరఖాస్తుల ప్రాసెసింగ్ కాకపోవడం వల్ల దరఖాస్తుదారులు వేచిచూడక తప్పని పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం ఎంఎస్ఎంఈ–2024ను విడుదల చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ ఐపాస్ చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్ఎంఈ పాలసీని రూపొందించినా.. దాని అమలులో జాప్యంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో వివిధ వర్గాలకు కల్పిస్తున్న సబ్సిడీలను పెంచడంతోపాటు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను బ్యాంకు రుణాలకు గ్యారంటీ కింద చూపే వెసులుబాటు కల్పిస్తామని, ఈ మేరకు బ్యాంకర్లను ఒప్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాయితీల పెంపు విషయం పక్కనపెడితే, అసలు ఇంతవరకు ఆ రాయితీలకు సంబంధించిన బకాయిలనే ప్రభుత్వం విడుదల చేయకపోవడం గమనార్హం. అంతేకాదు సరసమైన ధరలకు భూములను సమకూర్చడమేగాక, ప్రభుత్వం అభివృద్ధి చేసే పారిశ్రామిక పార్కుల్లో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈలకు రిజర్వు చేస్తామని కూడా ప్రభుత్వం పేర్కొన్నది. అయితే ప్రభుత్వం విడుదల చేస్తున్న వరుస భూసేకరణ నోటిఫికేషన్లకు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. దీంతో ఇండస్ట్రీ పార్కుల వ్యవహారం ఇప్పట్లో ఓ కొలిక్కి వస్తుందా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

### ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలకు స్థలాలెక్కడ?

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లను అభివృద్ధి చేసి అందులో 20 శాతం ఎంఎస్ఎంఈలకు కేటాయిస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. అలాగే రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున చిన్నతరహా ఫ్లాట్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయనున్నట్టు, వీటిలో స్వయం సహాయక సంఘాలు చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహిస్తామని చెప్పారు. అయితే వీటి కోసం భూసేకరణకుగానీ, నిర్మాణాలకుగానీ ప్రభుత్వం వద్ద నిధులు లేవని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ల కోసం సేకరించిన భూములనే కొత్త పారిశ్రామిక వాడలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ కోసం పది జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేసింది. రానున్న రోజుల్లో వీటినే కొత్త పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దే వీలుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. దీంతో నిధుల కొరత కారణంగా మిగిలిన హామీల మాదిరిగానే ఎంఎస్ఎంఈ పాలసీ కూడా తయారవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎంఎస్ఎంఈ పాలసీకి సంబంధించి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేస్తే కొంత స్పష్టత వచ్చే వీలుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

### సబ్సిడీల పెంపూ.. ఒట్టి మాటేనా?

కొత్త పాలసీలో టీ–ఐడియా పథకం కింద తయారీ సంస్థలకు ఇస్తున్న క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీని 15 శాతం నుంచి 25 శాతానికి పెంచి.. గరిష్ఠ రాయితీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలకు సవరిస్తున్నారు. అలాగే టీ–ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న రాయితీలు 35 శాతం నుంచి 50 శాతానికి పెంచుతూ.. గరిష్ఠ రాయితీ పరిమితిని రూ.75 లక్షల నుంచి కోటి రూపాయలకు పెంచనున్నట్టు చెప్తున్నారు. ఇక మహిళా యాజమాన్యంలో నడిచే ఎంఎస్ఎంఈలకు ఇస్తున్న 10 శాతం అదనపు రాయితీని 20 శాతంగా నిర్ణయిస్తూ.. గరిష్ఠ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు వృద్ధి చేయనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. కానీ అసలు మార్గదర్శకాలే లేకపోవడంతో ఈ కొత్త పాలసీ అమలుకు నోచుకోలేక పోతున్నది. అంతేకాదు సబ్సిడీల బాపతు ఇవ్వాల్సిన రూ.3,000 కోట్ల బకాయిలను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. దీంతో లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## కాగితాలకే పరిమితం

### ఆరు నెలలు దాటినా కార్యరూపం దాల్చని భూముల లీజు వ్యవహారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పరిశ్రమల కోసం భూములను లీజుకి ఇచ్చే విధానం కాగితాలు దాటి కార్యరూపం దాల్చడంలేదు. పరిశ్రమ ఏర్పాటు చేసుకునేవారికి భూములను విక్రయించడమే కాకుండా కావాల్సినవారికి లీజుకు కూడా ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ, ఇది జరిగి ఆరు నెలలు దాటినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రంలో భూముల ధరలు భారీగా పెరగడంతో పరిశ్రమ పెట్టాలనుకునేవారికి భూముల కొనుగోలు తలకు మించిన భారంగా మారింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో ఆవిష్కరించిన ఎంఎస్ఎంఈ–2024 పాలసీలో లీజు విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. పరిశ్రమల కోసం భూములను విక్రయించడమే కాకుండా అవసరమైనవారికి 30 ఏండ్లపాటు లీజుకు ఇవ్వాలని, ఇంకా కావాలంటే లీజు గడువును పొడగించే వెసులుబాటు కూడా కల్పిస్తామని ఆ పాలసీలో పేర్కొన్నారు. అంతేకాదు, చిన్నతరహా పరిశ్రమల కోసం షెడ్లు నిర్మించి లీజుకి ఇస్తామని, పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లను అభివృద్ధిచేసి వాటిలో 20 శాతం ఎంఎస్ఎంఈలకు కేటాయిస్తామని ప్రకటించారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వంలో భేష్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమల కోసం చౌక ధరలకే భూములను కేటాయించడంతోపాటు 90 రోజుల్లోగా డబ్బు చెల్లించే వెసులుబాటుని కల్పిస్తూ టీఎస్ ఐపాస్ చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీంతో చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సులభంగా బ్యాంకుల నుంచి రుణాలు పొంది వ్యాపారాలు ప్రారంభించేవారు. కాగా, కొంతకాలంగా రాష్ట్ర సర్కారు కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ పేరుతో గందరగోళ వాతావరణాన్ని సృష్టించడంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభలకు జిల్లా ప్రతినిధులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎలైట్ హోటల్ హాల్ లో సోమవారం జరిగిన మహాసభలకు సిద్దిపేట జిల్లా నుంచి కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్, బెక్కంటి సంపత్, శివలింగు కృష్ణ, శ్రీనివాస్ లు ప్రతినిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు తంబు విధానాన్ని తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. సంక్షేమ బోర్డుకు సాంకేతిక లోపాల వల్ల సంక్షేమ ఫలాలు సకాలంలో అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతీ నెలా రూ. 6వేల పింఛన్ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్షసాదిపులకు పాల్పడుతూ చిన్నచూపు చూస్తుందన్నారు. కార్మికుల కనీస అవసరాలు తీర్చే ఆలోచనలు లేదని, కారోనా సమయంలో లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్మికుల జీవనోపాధి లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో మోడీ ప్రధానిగా అయినప్పటి నుండి ధనికులైన ఆదాని, అంబాని కుటుంబాలకు అమ్ముడుపోయి వారికి మాత్రమే పని చేస్తూ పేద, మద్యతరగతి వారిని గాలికి వదిలేశారని విమర్శించారు.రాబోయే భవిష్యత్తులో భవన నిర్మాణ కార్మిక రంగాన్ని ఏకం చేసి కార్మిక హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు.

# మంత్రి ఉత్తమ్ పర్యటన విజయవంతం చేయాలి.. ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి ఈ నెల 22 నీటిపారుదల పౌరసరఫర శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు సోమవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళ వారం నాడు తాటిపాముల గ్రామానికి దాదాపు 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం, 25 లక్షల సిసి రోడ్లు 500 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎల్సోజ్ నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మీలాల్ నాయక్ , పి ఎ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, డానియల్, కిష్టు నాయక్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ు నాయకులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి

## మాజీ సర్పంచ్ పారా సీతయ్య

**కోదాడ అక్షిత ప్రతినిధి**

సమాజంలో అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా విద్య కై పోరాడిన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లను విగ్రహ నిర్వహణ



కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇంకా అనేక మంది ముఖ్య అతిథుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యనారాయణ, బాల్ రెడ్డి, సైదా నాయక్, గార్లపాటి వీరారెడ్డి, పంది తిరపయ్య, దండా వీరభద్రం, చలిగంటి లక్ష్మణ్, గంధం యాదగిరి, యాకూబ్, మురళి, వెంకటేష్ శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే సౌకర్యాలు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోనికొండూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన స్కూల్ డే కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలలో గణిత శాస్త్ర



ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని వారి సేవలను తల్లిదండ్రులు పిల్లలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంఐతం పద్మలత జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ రిటైర్డ్ ప్రొఫెసర్ శర్మ ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఎం ఈ ఓ ఎం.శ్రీధర్ వరంగల్ఏ ఎం ఓ యు సుజన్ తేజ, వరంగల్ డిసిఇబి కార్యదర్శి జి కృష్ణమూర్తి కొండూరు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్, పాఠశాల స్థలదాత రత్నాకర్ రెడ్డి , కమిటీ చైర్మన్ అభేదాబేగం, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వలిగొండ భవిత సెంటర్లో అవగాహన సదస్సు







**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య లు కలిసి విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ మండల విద్యాధికారి సుంకొజు భాస్కర చారి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాల పై తెలిపి, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో మారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ రిసోర్స్ పర్సన్ లు సుర్వి సుజాత, కమల విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీఎస్ నర్మెట్ట యందు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో బ్యానర్లు ,కరపత్రాలు పాఠశాల హెచ్ఎం ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన, మండల



విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించి బడిబాట ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ఎంపీపీ ఎస్ నర్మేట యందు అన్ని రకాల మౌలిక వసతులతో పాటు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం ఉందని వారిని ఉపయోగించుకొని నర్మెట ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం మనీష్ కుమార్ మాట్లాడుతూ నర్మెట గ్రామ ప్రజలు వారి పిల్లలను మన గ్రామంలోనే ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధి కి పాటు పడాలని కోరారు. అనవసరంగా ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా , ఎండి అర్షద్, బి .యాదగిరి, జె. సునిత ,జి .లలిత, సిఆర్పి రేణుక గారు, ఏ ఏ పీసీ చైర్మన్ లింగంపల్లి రజిత కుమార్ పాల్గొన్నారు.

# బంగారం వెండి వస్తువులను జాగ్రత్త పరుచుకోండి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**



గుడిలో ఉన్న బంగారం వెండి వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని ఎసై శేఖర్ అన్నారు.అడవిదేవులపల్లి మండల ప్రజలకు ముఖ్య గమనిక గత కొద్ది రోజులుగా అడవిదేవులపల్లి పరిసర గ్రామాలలో గల గుళ్ళలో అనుమానిత వ్యక్తులు రాత్రి సమయంలో చొరబడి తాళం పగలగొట్టి బంగారం వెండి వస్తువులతో పాటు హుండీలోని డబ్బులు దొంగతనం చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఊరిలో ఉన్న గుడి కమిటీ వారు మీ గుడిలో ఉన్న బంగారం వెండి వస్తువులను జాగ్రత్తగా పరుచుకోగలరు హుండీలో ఉన్న డబ్బు తీసి బ్యాంకులో డిపాజిట్ చేసుకోగలరని ఎసై శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పౌష్టిక ఆహార లోపం లేకుండా చూసుకోవాలి

## సిడిపిఓ లావణ్య కుమారి

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండలంలోని కిష్టాపురం ఇప్పర్తి గ్రామాలలో ఐసిడిఎస్ సంయుక్తంగా పోషణ్ అభియాన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 8 నుండి 22వ తారీకు వరకు పోషణ పక్షం నిర్వహిస్తున్నారు ఈకార్యక్రమంలో భాగంగా కొరటికల్ సెక్టర్ లోని కిష్టాపురం ఇప్పర్తి గ్రామాల లలో పోషణ్ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకొని పౌష్టిక ఆహార లోపం లేకుండా చూసుకోవాలని బిడ్డ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు గర్భిణీలకు పౌష్టికాహారం ఐరన్ కాలుష్యం టాబ్లెట్స్ క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ వెంకటమ్మ సూపర్వైజర్ నాగమణి అంగన్వాడి టీచర్లు మంజుల సుజాత శంకరమ్మ ధనలక్ష్మి ఆశా కార్యకర్తలు కమల ధనలక్ష్మి గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి

## ఇస్కబావిగూడెం లో అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ట కు శంకుస్థాపన

## బిఆర్ఎస్ నేత నిమ్మల నవీన్ రెడ్డి

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి అన్నారు. మాడ్గుల పల్లి మండలంలోని ఇస్కబావి గూడెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగనిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు పనులకు ఆదివారం అయన స్థానిక నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని నాడు అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరచడం వల్లనే నేడు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలతోపాటు మైనార్టీ వర్గాల ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ముందడుగు వేస్తున్నారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లోమాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ ఎంపీపీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సామ వెంకన్న, వల్లపుదాసు చంద్రశేఖర్, పోతురాజు



సురేష్, మేడి మలాకి,గోలి ఆరోను-ప్రభాకర్, మేడి సుందర్, పోతురాజు శ్రీనివాసు,పోతురాజు ప్రభాకర్,మేడి రవి గోలీ సిద్దు, గోలిమదన్, వెలిజాల యాదగిరి,మేడి మోష, పోతురాజు నాగేశ్, ఎలిజాల అఖీల్, పోతురాజు సురేశ్, వల్లపుదాసు రాము, వల్లపు దాసు అశోక్,మంచికంటి శ్రీనివాస్ రెడ్డి, మంచికంటి నాగిరెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పోతురాజు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# నటి ఖుష్బూ 'ఎక్స్' ఖాతా హ్యాక్

సెలబ్రిటీల సోషల్‌మీడియా ఖాతాలు హ్యాక్‌కు గురి అవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల సింగర్ శ్రేయాఘోషల్, మంచు లక్ష్మి, త్రిష ఖాతాలు హ్యాక్ అయ్యాయి. అయితే ఈ ఘటనలు మరువకముందే తాజాగా మరో సెలబ్రిటీల సోషల్‌మీడియా ఖాతా హ్యాక్‌కు గురి అయ్యింది. తమిళ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఆమె ఎక్స్ ఖాతాలో వరుస సందేశాలు పోస్ట్ అవుతుండడంతో ఆ సందేశాలు చూసిన నెటిజన్లు ఆమె 'ఎక్స్' ఖాతా హ్యాకైందని భావించారు. ఈ క్రమంలోనే ఖుష్బూ దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఖుష్బూ ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేస్తూ, తన ఎక్స్ (గతంలో ట్విటర్) ఖాతా హ్యాక్ అయిందని చెప్పారు. తాను ఎన్నిసార్లు ప్రయత్నించినా లాగిన్ కాలేకపోతున్నానని, ఐడీ మరియు పాస్‌వర్డ్ వివరాలను అది అంగీకరించడం లేదని ఆమె తెలిపారు. గత కొన్ని గంటల్లో తన పేజీలో వచ్చిన ఏ పోస్ట్ అయినా తనది కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని, తన ఖాతా నుండి వచ్చే ఏ సందేశమైనా తాను పెట్టింది కాదని గుర్తించాలని ఆమె కోరారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం పాటుపడుదాం : చిరంజీవి

డ్రగ్స్ రహిత ) సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగానే డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఈ కార్యక్రమంలో ఇప్పటికే చిరంజీవి సహా పలువురు స్టార్ నటులు భాగస్వామ్యం అయిన విషయం తెలిసిందే. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సైతం తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి యువత సహకరించాలని పిలుపునిచ్చారు.





# అలాంటి వాడితోనే తాళి కట్టించుకుంటా!

త్రిష ప్రస్తుతం 'థగ్ లైఫ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఆమె ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో వివాహం గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. వివాహబంధంపై మీ అభిప్రాయమేంటి? అనే ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ.. 'జరుగుతున్న పరిణామాలు, చూస్తున్న నిదర్శనాలను బట్టి ప్రస్తుతానికైతే పెళ్లిపై నాకంత సదభిప్రాయం లేదు. నిజం చెప్పాలంటే మూడుముళ్ల బంధంపై నాకు నమ్మకం పోయింది. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. కొందరైతే విడాకులు తీసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి నాకు రాకూడదని కోరుకుంటున్నా' అన్నారు త్రిష. ఇంకా చెబుతూ 'పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనడిగితే నాదగ్గర సమాధానం లేదు. ఎప్పుడు చేసుకుంటారు? అనంటే నాకు తెలియదు. అసలు నాకు పెళ్లి యోగం ఉందో లేదో తెలియదు. పెళ్లి జరిగినా ఓకే.. జరక్కపోయినా ఓకే. నాకైతే బాధ లేదు. మనిషి ఆశాజీవి కాబట్టి ఒక్కటి మాత్రం చెబుతా.. పెళ్లంటూ చేసుకుంటే నచ్చినవాడ్నే చేసుకుంటా. వాడు జీవితాంతం నాకు తోడుంటాడని నమ్మితేనే తాళికట్టించుకుంటా. ఇదిమాత్రం పక్కా' అని చెప్పుకొచ్చారు త్రిష. ఈ సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ సైతం షాకయ్యారు.



# జంక్షన్‌లో జరిగే ప్రేమకథ

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'సూర్యాపేట్ జంక్షన్'. అభిమన్యుసింగ్ కీలకపాత్ర పోషించారు. రాజేష్ నాదెండ్ల దర్శకుడు. అనీల్‌కుమార్ కాట్రగడ్డ, ఎన్.శ్రీనివాసరావు నిర్మాతలు. ఈ నెల 25న గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమా విడుదల కానుంది. ప్రచార చిత్రాలవల్ల సినిమాపై అంచనాలు పెరిగాయని, మంచి కథతో రూపొందిన ఈ చిత్రం తప్పక ప్రేక్షకులకు నచ్చుతుందని హీరో ఈశ్వర్ నమ్మకం వ్యక్తం చేశారు. ఇందులో యాక్షన్ సీన్స్ సహజంగా ఉంటాయని, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయని నిర్మాత అనిల్‌కుమార్ కాట్రగడ్డ తెలిపారు. ఈ చిత్రానికి కథ: ఈశ్వర్, మాటలు: సత్య, రాజేంద్ర భరద్వాజ్, కెమెరా: అరుణ్‌ప్రసాద్, సంగీతం: రోషన్ సాలూరి, గౌరహరి, నిర్మాణం: యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్.



# మూడో షెడ్యూల్ మొదలు?

ఎట్టకేలకు విహారయాత్రలు ముగించుకొని మహేశ్‌బాబు హైదరాబాద్ చేరుకున్నారు. రాజమౌళి కూడా జపాన్ పర్యటన ముగించుకొచ్చేశారు. వీరిద్దరి కలయికలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక పానిండియా ప్రాజెక్ట్ '%బూ=వీదీ%29' ప్రారంభం ఆలస్యమైనా.. మొదలైన నాటినుంచి షూటింగ్‌ని మాత్రం జెడ్ స్పీడ్‌తో నడిపించారు రాజమౌళి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ పూర్తయ్యాయి. మధ్యలో టూర్ వల్ల కాస్త బ్రేక్ పడింది. అయితే.. ముందుగా ప్లాన్ చేసుకున్న ప్రకారం.. ఈ సినిమా షూటింగ్‌కు కావాల్సిన సరంజామానంతా టీమ్ సైలెంట్‌గా సిద్ధం చేసిపెట్టేయడంతో రాజమౌళి, మహేష్‌లు విదేశాల నుంచి తిరిగి రాగానే.. ఏ హడావిడీ లేకుండా పీస్‌ఫుల్‌గా కొత్త షెడ్యూల్ మొదలైపోయింది. ఈ షెడ్యూల్‌లో మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రా జాయిన్ అయినట్టు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని వినికిడి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాకు సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

# వెంకట్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**



నాగార్జున సాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం గారకుంటపాలెం గ్రామానికి చెందిన గార్లపాటి వెంకట్ రెడ్డి ప్రమాదవశాత్తు ఆదివారం ప్రమాదవాషత్తు ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడి దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకులద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోమవారం గారకుంటపాలెం గ్రామానికి చేరుకొని గార్లపాటి వెంకట్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, పండిత్ రెడ్డి,తోపాటు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం



**అక్షిత న్యూస్**
**వేములపల్లి/మాడ్గులపల్లి :**




ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి సెక్టర్ మొలకపట్నం గ్రామంలోని 1–2 అంగన్వాడి కేంద్రంలో సోమ వారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్నారులు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు పప్పులు ఆకుకూరలు కూరగాయలు పాలు, గుడ్లు పండ్లు ఎండు ఖర్జూర నువ్వులు మునగ కాయలు ప్రతి రోజు ఆహారంలో ఉండేలాగా శ్రద్ధ తీసుకోని సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు యాదమ్మ,రజిత, ఆయాలు రజిత,తోపాటుతల్లులు ,పిల్లలు, కిశోర బాలికలు తదితరు లు పాల్గొన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్, దామచర్ల ప్రాజెక్టు ఆగామోత్కూర్ సెక్టర్ పరిధి లోని కోయిలపాడు అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్బంగాఆమెమాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు ,పిల్లలు ప్రతిరోజు చిరు ధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు, ఆకుకూరలు, కూర గాయలు, తీసుకోని పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలని అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పార్వతి,ఆశవర్కర్లు జానకమ్మ,యాదమ్మ ,విఓఎ సోని, జ్యోతి ,తల్లులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉత్తమ్ రాక

**మిర్యాలగూడ ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలోని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఈ నెల 22న నిర్వహించ నున్న నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ సమీక్ష సమావేశానికి ఆఘమేఘాల మీద కళాభారతి మినీ ఆడిటోరియంను సిద్ధం చేసిన అనంతరం వేదికగా మారింది. మంత్రి ఉత్తమ్ తుఫాన్ లా హెలికాప్టర్ లో తొలుత సూర్యాపేట జిల్లా కోదాడ. , హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పూర్తి అయిన తర్వాత మిర్యాలగూడకు మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మిర్యాలగూడ వైదేహి వెంచర్ సమీపంలోని హెలిప్యాడ్ లో దిగి అక్కడ నుండి టీఎన్ఆర్ గార్డెన్స్ సమావేశానికి హాజరవుతారని అధికారులు పేర్కొన్నారు. అయితే సమావేశం మున్సిపల్ కార్యాలయంలోనీ మీటింగ్ హాలులో నిర్ణయించి, విద్యుత్ సరఫరాలో ఇబ్బంది కలుగుతున్నదని కళాభారతి ఆడిటోరియంకు మార్చారు. అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆడిటోరియంలో విద్యుత్, ఎసి, మైక్ సిస్టమ్ అంతా సిద్ధం చేశారు. ఆడిటోరియం లోపల బయట శు భ్రపరచారు. తీరా సమావేశం వేదికను టీఎన్ఆర్ గార్డెన్స్ కు మార్చారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఆందోల్ మండల పరిధిలోని కన్ సాన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ధాన్యాన్ని విక్రయించే సమయంలో దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరిస్తుందన్నారు. సన్నాలతో పాటు దొడ్డు ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 లకు, సాధారణ రకానికి రూ. 2300 లకు కొనుగోలు చేస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు తెలుగు మహిపాల్, మొరబోయిన కృష్ణ, శేరి నాగార్జున రెడ్డి, గ్రామ విఓఏ రామన్నగారి ఆంజనేయులు, మహిళా గ్రామ సమైక్య అధ్యక్షురాలు నాగరాణి,కాడేం రవీందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకంటి వీరేశం, వని సత్తయ్య, జోగాల గోవర్ధన్, ఉసిరిక పల్లి యాదయ్య, కలపల్లి ప్రభు, బేగరీ దుర్గయ్య, కాడేం మాణయ్య, మల్లేశం, శ్రీశైలం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా, ఏఐపై అప్రమత్తంగా ఉండాలి

## త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు

## అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్ధకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

### ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

### టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదు

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, ఫైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కె శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

### తీర్మానాలు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది.
సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది.
టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.
ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

# చారిత్రక స్నేహంగా తెలంగాణ... జపాన్

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

## ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం



గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు– ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ–, బయో –టె–క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు– ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ–'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్కు చెందిన మారుబెని కార్పొరేషన్తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ను ఏర్పాటు– చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు– ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు– వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు– నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ– ఏర్పాటు– చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ– రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

మే డే పోస్టర్లు ఆవిష్కరణ




వార్త 8లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 22 ఏప్రిల్ 2025 పేజీలు : 8

# యువతకు ఉపాధి కల్పన కోసం

# మూడంచెల వ్యూహం

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**-100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ**



ఖమ్మం /అక్షిత బ్యూరో :

కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి...మిగతా 2లో



## అంగన్వాడి టీచర్లకు పరిహారం చెల్లించాలి

వార్త 8లో



## పసుపులేటి సత్యనారాయణకి కాపు సంఘం నేతల ఘన నివాళులు

వార్త 8లో

## సబ్ కలెక్టరేట్‌కు రంగుల కల




వార్త 8లో

## సబ్సిడీని వెంటనే విడుదల చేయాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :

ఎస్సీ ఇండస్ట్రీస్ 2018-2022 సబ్సిడిని వెంటనే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరంలో కోరారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, దళితులపై దాడుల చేసే నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మిగులు భూములను దళితులకు పంపిణీ చేయాలని, చేరువులను కాపాడాలని, యాద్గార్ పల్లి చెరువు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమితి డివిజన్ కన్వీనర్ ఇందుగుల సైదులు, ఈ గిరిజన సంఘం నాయకులు డి.లింగానాయక్, సిపిఐ వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, డి.నెహ్రూ, వి. సుధాకర్ లు పాల్గొన్నారు.






## పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

వార్త 8లో

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం



### -డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

### -100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు.రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని రాష్ట్ర జిడిపి పెరుగుదలకు కుటుంబ బాగు కోసం సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు.రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు.మేగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు వివిధ కంపెనీల ప్రతినిధులు యువత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత, సామరస్యాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం

### మేడే ఘనంగా నిర్వహించాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :**

దేశ ప్రజల్లో ఐక్యత, సామరస్యం విచ్చిన్నం చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కందుకూరి కన్వెన్షన్ లో సీపీఎం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగుస్తున్నారని ఆరోపించారు. సొంత ఏజండాతో ప్రభుత్వాలు నడుపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వాలు మత రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నారన్నారు, వైషమ్యాలు పెంచుతున్నారని ఆరోపించారు. సంక్షేమమనే కేంద్ర ప్రభుత్వంలో లేదని ప్రతీకార పనులే చేస్తున్నారని ఆరోపించారు. ముస్లింల ఆస్తులను కాజేసేందుకు వక్ఫ్ సవరణ చట్టం చేసారని ఆరోపించారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీజెపీ పాలిత రాష్టాలలో సంక్షేమ పథకాలు అమలు చేయలేని తెలంగాణ బీజేపీ నాయకులు అధికారం కోసం కలలు కంటూ న్నారన్నారు. కేవలం రెచ్చిగొట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ ఏనాడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఐన బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయటం లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మే డే ను వాడ వాడన, గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని కోరారు. మేడే రోజున మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శనకు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,




సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, మిర్యాలగూడ మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, నాయకులు రేమిడల పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, ఆయూబ్ పాల్గొన్నారు.



# గుగ్గిళ్ల దివ్యమూర్తికి పద్మశాలి కుల ప్రముఖులచే వేములవాడలో ఘనంగా సన్మానం

### -డా. దివ్యమూర్తికి 100 వ సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన పద్మశాలి కుల ప్రముఖులు ఘనంగా సన్మానించారు.డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రతిభను గమనించి అతనికి సన్మానం చేసినట్లు పద్మశాలి కుల ప్రముఖులు తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 100 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో రవితేజ విజయ్ నేత బూర సదానందం టీచర్ వోడ్నల సదానందం నక్క శ్రీనివాస్ వెల్దండి సదానందం కొక్కుల ప్రసాద్ కోడం గణేష్ డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించండి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో సోమవారం బడిబాట కార్యక్రమం పాంప్లెట్ ను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. శేఖర్ , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి గవ్వజ్యోతి ప్రారంభించారు. గ్రామంలో విద్యార్థులచే బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు నృత్యం ద్వారా అందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోని చేరాలని సూచించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సామాజికంగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని, మా ఉపాధ్యాయులు జవాబుదారీతనంగా ఉంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల భావి భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాది అని తెలియజేశారు. అదేవిధంగా మేధావులు తయారైంది కూడా ప్రభుత్వ పాఠశాలలోనే అని తెలిపారు .అందువల్ల ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని , మంచి మేధో సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ,కాబట్టి విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించడానికి ,జీవితం పట్ల అవగాహన పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలియజేశారు. ఉన్నత పాఠశాల వెల్లంకి ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను చులకన భావంతో చూడడం వల్ల ఇప్పటి ఒక తరము నాశనం అవుతుందని తెలియజేశారు. అలా కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పంపిస్తే జీవిత ఆశయాలు, నైతిక విలువలు , జీవితం ఎలా కొనసాగాలి అనే విషయాలన్నీ కూడా చదువుతోపాటు ప్రభుత్వ పాఠశాలలోని నేర్చుకుంటారని తెలియజేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన పాఠశాలను జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి మీ పిల్లలందరినీ మా పాఠశాలలోనే చేర్పించాలని తెలియజేశారు . ఆచార్య కూరెళ్ళ గ్రంధ పాలకులు తాటిపాముల స్వామి , ప్రముఖ జర్నలిస్టు శశిధర్ రెడ్డి ,కర్రే రాజు , పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ , మందుగుల వెంకటయ్య , కొసనం మాధవి , అలాగే అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా, సోమవారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల పనిచేస్తాయని, బడి ఈడు పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్, మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**





ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను బోధిస్తున్నామని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్య బోధన చేస్తున్నామని, సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, వరప్రసాద్, మోహన్, కరుణాకర్ అనిల్ కుమార్, రాజయ్య పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఉపాధ్యాయులకు పూల బాట వేసి పూల వర్షం కురిపించిన విద్యార్థులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెముల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2002-03 లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు



ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 22 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతరాజు వెంకటేశ్వర్లు, బేతోజు రాణి, వెంకన్న, శ్యామ్ సుందర్ మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ వృధాగా నీరు

## చూసి చూడనట్లు ఉంటున్న అధికారులు

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

మిషన్ భగీరథ పైల్‌లైన్ లీకేజీతో నీరు వృథా అవుతున్న సంబంధిత అధికారుల పట్టింపు లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం కోడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో తాగునీరు వృథా అవుతుందని వెల్లడించారు. భగీరథ పైప్‌లైన్ లీకేజి చాలా రోజులుగా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపించారు. పైప్ లైన్ లీకేజీ తో నీరు వృధాగా పోవడమే కాక నీరు నిలిచి దోమలకు, ఈగలకు ఆవాసాలుగా మారే ప్రమాదం ఉందన్నారు, బయటకు వచ్చిన నీరు లీకేజీ తో ఆగిన తర్వాత పైపులలోకి మురికి నీరు చేరుతుందని ఆ నీటినే ప్రజలు తాగితే అనారోగ్య సమస్యలు వచ్చే పరిస్థితి ఉందన్నారు, తక్షణమే లీకేజీ ఆరికట్టి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా ఎలాంటి పైప్ లైన్ లీకేజీ లేదని మా దృష్టికి అలాంటిదేమీ రాలేదని ఒకవేళ లీకేజీ ఉంటే అరికడతామని తెలిపారు.



# సాహిత్యాన్ని ప్రజల మధ్యకు చేర్చిన కవియాత్ర







ఖమ్మం /అక్షిత బ్యూరో :

వికాస వేదిక సాహిత్య సంస్థ మై స్కూల్ కవియాత్ర సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీష్టాత్మకంగా ఈ నెల 20 న ఆదివారం ఖమ్మం ఖిల్లా నుండి నేలకొండపల్లి బౌద్ధరామం వరుకు సాగే యాత్రను ప్రముఖ కవి డాక్టర్ గిరిసింహరావు పచ్చజేండా ఊపి లాంచానంగా ప్రారంభిస్తూ మండు టెండలో ఈ యాత్రచేయడం కవుల సంకల్పంకు నిదర్శనం అన్నారు. ఏ సంకల్పం తో ఈ పని తలపెట్టినారో అది సఫలీకృతము కావాలని పేర్కొన్నారు.కవి యాత్ర జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కారం శంకర్ బి వెంకట్ లు తమ సంస్థ ఈ సమాజం లో శాంతి ప్రేమ జ్ఞానం పంచుతూ ప్రజలు సుఖ సంతోషలతో పరిదడల్లానని కవులు భాధ్యత గా తీసుకొని సాహిత్యం ప్రజల మధ్య ఉండాలని కోరుకొంటూ ఇప్పటి వరకు అనేక చోట్ల నిర్వహించడం జరిగిందని తెలిపారు.వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు సాధనాల వేంకట స్వామి నాయుడు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యంలో నూతన వరవడి సృష్టిస్తూ అనేక సాహిత్య కార్యక్రమాలు వర్ధమాన యువ కవులను చేరదీసి వారికి వేదిక కల్పిస్తూ సుదూర ప్రాంతాల పరిచయాలు స్నేహ పూర్వక నడవడిక సాహిత్యం పై అవగాహన కల్పించి చైతన్యం ప్రజాపథం ప్రజాహితం కోరుకుంటూ నిర్వీరామ కృషి చేస్తూ సమాజం లోని రుగ్మతలు రూపుమాపి మనిషి మనిషి మహొన్నతంగా ఉండాలని గాడితప్పుతున్న యువతరానికి దిశ నిర్దేశం చేసే కవిత్వాన్ని సృజన చేస్తూ ఉందని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చడతామనిఅన్నారు.ఈ యాత్ర ఖమ్మం మయూరి సెంటర్ నయ బజారు వరంగల్ క్రాస్ రోడ్స్ ముదిగొండ గోకినేపల్లి గువ్వలగూడెం లో భోజన విరామం అనంతరం నేలకొండపల్లి లో ఏడిషనల్ డిజిపి నటులు కవి రాందాస్ తేజ ముఖ్యతిది గా పాలుపంచుకొంటూ సందేశత్మాక కవియాత్రకు కొనియాడినారు.భక్త రామాదాసు విగ్రహానికి పూలమాలతో నివాళి అరిపించడం యాత్ర లో ప్రతి సెంటర్ లో అతిధులచే సందేశం కవులచే కవితాగానం జరిగింది.ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంత ప్రముఖ కవులు చలపాక ప్రకాష్ ఎస్ యం సుభాని జన శ్రీ జనార్ధన్ ఇంకా బుక్కా సత్యనారాయణ ఆంగోతు జయవాసు రాజేష్ రాజేందర్ నల్ల కృష్ణ వీరభద్రం జహీరుద్దీన్ గుమ్మడి పుల్లయ్య శైలజా శ్రీనివాస్ సంధ్య చిలకబత్తిన వీరబాబు కృష్ణారావు మద్దం రమణ మూర్తి పంజాల ఐలయ్య కట్టెకోల చిన్న నర్సయ్య గాజుల భారతి కొత్త శంకర్ రెడ్డి తులసి దాస్ లు కవిత్వం చదవగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత చలపాక ప్రకాష్ సామాజిక సేవకుడు లతీఫ్ గాయకులు శేఖర్ బాబు పున్నయ్య పురుషోత్తం ఇటీవల పురస్కారాలు అందుకున్న బుక్కా సత్యనారాయణ లను అభినందన సత్కారము అందించనైనది.యాత్ర ముగింపు సభలో వేంకట స్వామి నాయుడు రచన నీవే ప్రశ్న అయిన చోట డా దూత రామ కోటేశ్వరరావు రచన పాలేరు నుండి పర్ణశాల వరకు హైదరాబాద్ కు చెందిన జన్ను లక్ష్మి రచన నువ్వూ నేను ఓ ప్రపంచం కొంపెల్లి రామయ్య -నా గమనం హైదరాబాద్ కు చెందిన విజయరామ రాజు చైతన్య పతాకం పాటల సిడిలను ఆవిష్కరించడం పాలుగోన్న కవులందరిని ఘనంగా సత్కరించారు.

# ఆర్మూర్ లో ఏసిబి కి చిక్కిన చిన్న తిమింగలం

- పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో తనిఖీ
- వలవిసిరి పట్టుకున్న ఆంటీ కరప్షన్ బ్యూరో అధికారులు
- ఉలిక్కిపడిన వివిధ ప్రభుత్వ అధికారులు
- లంచం అడిగితే 1064 నెంబర్ను సంప్రదించండి

ఆర్మూర్ అక్షిత ప్రతినిధి:

ఆర్మూర్ డివిజన్ పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించి అదే కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాగంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ శర్మ, ను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నందిపేట మండలంలోని ఒక గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన పని సి సి రోడ్డు నిర్మాణ పనుల బిల్లును ఇవ్వమని అడిగితే ఏవో దానికి లంచం 7500 డిమాండ్ చేశాడు.దానికి కాంట్రాక్టర్ 7000



ఇస్తానని చెప్పి ఒప్పందం చేసుకొని వెళ్లి ఏసీబీ ని కలిశారు తిరిగి తిరిగి వేసారిన కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించాడు పథకం ప్రకారం ఏసీబీ డిఎస్పి ఆర్మూర్ పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో విధులలో ఉన్న ఏవో వద్దకు కాంట్రాక్టర్ ద్వారా ఏడు వేల రూపాయలను అధికారులు పంపించి అకస్మాత్తుగా దాడి చేసి పట్టుకున్నారు. చట్టం ప్రకారం ప్రభుత్వ అధికారులు ఎవరు కూడా లంచం తీసుకోవద్దని అది చట్టరీత్యా నేరమని ఎసిబి డిఎస్పి అన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఫేస్బుక్ ద్వారా ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని అలాగే టోల్ ప్రి నెంబర్1064, 9440446106, ఈ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డి.ఎస్.పి వెల్లడించారు. అరెస్టు అయిన అధికారం నుండి ఏడువేల రూపాయలను స్వాధీన పరుచుకుని కోర్టు ముందు హాజరపరిస్తామని ఉద్యోగిని కస్టడీలోకి తీసుకొని కేసును విచారిస్తున్నామని డిఎస్పి వెల్లడించారు.

# సామాజిక కార్యక్రమాలలో మై హూమ్ ముందంజ

హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :

సామాజిక కార్యక్రమాలలో మై హూమ్ సంస్థ ముందు వరసలో ఉంటుందని సంస్థ హెడ్ యన్. శ్రీనివాసరావు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా మఠం పల్లి మండలం గుండ్లపల్లి గ్రామం నందు ఇటీవల ప్రతిష్ట చేసిన 25 అడుగుల శ్రీ ఆంజనేయ స్వామి ఏకశిల విగ్రహ ఆలయ అభివృద్ధి కోసం మై హూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,మేళ్లచెరువు యాజమాన్యం 2లక్షలు సహాయం అందజేయడం జరిగింది.ఈ యొక్క 2లక్షల రూపాయల చెక్ ని సంస్థ యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు ఆలయ కమిటీ కి అందచేసారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మా యొక్క సంస్థ సామజిక కార్యక్రమములలో భాగంగా అన్న దాన కార్యక్రమమునకు ఆర్ధిక సహాయం అందిచడం జరిగింది అని అన్నారు, సి.యస్.ఆర్ నిధుల నుంచి పరిసర గ్రామాల యందు అభివృద్ధి కోసం సంస్థ ఎప్పుడు ముందువుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధి గుండా బ్రహ్మారెడ్డి, సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ రామ్, ఏజియం శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

రామన్నపేట అక్షిత ప్రతినిధి

దుబ్బాక గ్రామంలోని ముందస్తుగా బడిబాట కార్యక్రమంలో మన ఊరి పిల్లల్ని మన ఊరి బడిలోనే చేర్పించండి ప్రైవేట్ బడి కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో వసతులు కలిగి ఉన్నాయి ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుంది . కాబట్టి మన గ్రామ విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో వాళ్ల తల్లిదండ్రులు చేర్పించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చల్ల భవాని గారు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత గారు ఉపాధ్యాయులు జె అరుణ, ఏ వెంకటేశం,ఏం స్వామి, ఎన్ క్రాంతి, ఎండి నజీర్, ఎస్ నాగమణి, బి మహేష్, పి రేణుక, డి ధనమ్మ, సిహెచ్ రవి, పి సుష్మిత, అంగన్వాడీ టీచర్ పి.సరళ, దుబ్బాక పూర్వ విద్యార్థులు గట్టురమేష్, గుండాల నరేష్, ఉప్పుల మత్స్యగిరి, గోగు నవీన్, గట్టు బాలు, గుండల ప్రసాద్, గుండాల అనిల్ ,కంబాలపల్లి శ్రీశైలం, గట్టు సుందర్,గాదె రాజకుమార్, గట్టు రాము, గట్టు జ్యోతిబాస్, కొండ సాయి, పుట్టల ఉదయ్, పైళ్ళ లింగస్వామి, గట్టు విష్ణు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సార్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో టీజీఈ జేఏసీ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టీజీఈ జేఏసీ పిలుపుమేరకు 25 న ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీ మరియు సదస్సును జయప్రదం చేయాలని పోస్టర్ పాంప్లెట్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు మాట్లాడుతూ జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న అన్ని విషయాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ర్యాలీకి ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల నుండి పెద్ద ఎత్తున పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ కళాశాల విద్య సంఘ బాధ్యులు కే కిరణ్ కుమార్ డాక్టర్ ఓంకార్ డాక్టర్ కరీం డాక్టర్ బి శ్రీనివాస్ డాక్టర్ కార్తీక్ డాక్టర్ చెంచురత్తయ్య డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ శ్రీనివాస సరీన్ డాక్టర్ అనిత కోటమ్మ బి వెంకటేశ్వర్లు డాక్టర్




నాగేశ్వరరావు డాక్టర్ కవిత ఇంద్రాణి ధర్మయ్య టీఎన్జీవో బాధ్యులు రాజు ఏ దేవేందర్ విజయ్ శ్రీనివాస్ గెస్ట్ ఫ్యాకల్టీ సంఘ బాధ్యులు బి అప్పారావు అభిజిత్ డాక్టర్ వీరన్న డాక్టర్ శ్రీనివాసరావు కోటేశ్వరరావు అవుట్సోర్సింగ్ సంఘ బాధ్యులు ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీకి తరలి వెళ్లిన ఉద్యమ కారులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ సమావేశానికి తెలంగాణ ఉద్యమ కారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తరలి వెళ్లారు.ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని 25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కేవి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్ నేలవెల్లి వెంకటేశ్వరావు పెళ్ళూరి విజయ్ కుమార్ రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కామని అనంతలక్ష్మి గద్దె వెంకట్రామయ్య వెంకటప్పయ్య గోపయ్య గౌడ్ యాకూబ్ అంకాలు రాము శివరాం నాయక్ స్వరూప ధనలక్ష్మి జయ పద్మ మేరీ యాకలక్ష్మీ వెంకటమ్మ మంగమ్మ పద్మ లాలమ్మ వెంకటలక్ష్మి మల్లమ్మ వీరమ్మ అంకమ్మ కిరణ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బూర బాల సైదులుగౌడ్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి సోమవారం పిల్లలమర్రిలో సన్నాహక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు గౌడ్ ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభవిజయవంతం కావాలని పిల్లల మర్రి శివాలయంలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్మాట్లాడారు.సమైక్యపాలనలో వివక్ష గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో ఎన్నో అడ్డంకులను



ఎదుర్కొని, ప్రాణాలనుసైతంలెక్కచేయకుండా శాంతియుత వాతావరణం లో పోరాటాలు కొనసాగించారని వివరించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర కాలంలోనే రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా గులాబీ జెండాఎగరడంఖాయమన్నారు. కెసిఆర్ సభ చూసేందుకు గులాబీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలోవార్డుఅధ్యక్షులు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె. సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు,సత్తయ్య,అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెండా దిమ్మెనుపరిశీలించారు.

# హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆధునిక పూణే గ్యాస్ సంస్థ ఐదవ కేంద్రం ప్రారంభం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాద్ నగరంలో ది కేఫ్ నీలోఫర్ యొక్క దార్శనిక అధ్యక్షులు ఎ బాబు రావు ప్రారంభించిన ఈ కొత్త కేంద్రం, వాణిజ్య వినియోగదారులకు పొదుపు, భద్రత, స్థిరత్వానికి భరోసా ఇచ్చేలా స్మార్ట్ గ్యాస్ ఆవిష్కరణలను అందించనుందనీ తెలిపారు. భారతదేశంలో వాణిజ్య, పారిశ్రామిక గ్యాస్ వ్యవస్థలు, పరిష్కారమార్గాలను అందించటంలో పేరుగడించిన పూణే గ్యాస్, తెలంగాణలో మొట్టమొదటి అంకితమైన వాణిజ్య, పారిశ్రామిక, సహజ వాయువు వ్యవస్థలతో పరిష్కార మార్గాలను అందించే పూణే గ్యాస్ అనుభవ కేంద్రాన్ని హైదరాబాద్లో ప్రారంభించినట్లు ప్రకటించడానికి గర్వపడుతోందనీ పేర్కొన్నారు. భారతదేశంలో అతిపెద్ద టీ కేఫ్, ఆతిధ్యరంగంలో ఖ్యాతిగడించిన సంస్థ కేఫ్ నీలోఫర్ చైర్మన్ ఎ బాబు రావు సమక్షంలో సోమవారం రోజు ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో పూణే గ్యాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెసల్ సంపత్, డైరెక్టర్ ఆఫ్ సేల్స్ భవెన్ ఉదేశి, ఇగ్నైట్ ఎల్ పి జీ మరియు ఫ్రాంచైజ్ ఓనర్ పూణే గ్యాస్ ఎక్స్పీరియన్స్ సెంటర్ సి ఈ ఓ వినయ్ ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూణే గ్యాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెసల్ సంపత్ మాట్లాడుతూ పూణే గ్యాస్ ఎల్లప్పుడూ ఇంధనాల అన్వేషణల ద్వారా వాణిజ్యాలను మార్చటంలో విశ్వసనీయతను కలిగి ఉందని, తమ ఎక్సపీరియెన్స్ సెంటర్ల ద్వారా మేధో అంతరాన్ని తగ్గించి ప్రతి వాణిజ్య సంస్థ తమ సంస్థ సేవలను సులువుగా పొందే వెసలుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంధన ఖర్చులు పెరగటం, స్థిరత్వ ఆదేశాలు కఠినంగా మారుతుండటం వల్ల పరిశ్రమలు స్మార్ట్, క్లీనర్ ప్రత్యామ్నాయాల వైపు వెళ్లడం చాలా ముఖ్యమని, తమ సంస్థ ఆ ప్రత్యామాయ మార్గాలనే అందిస్తోందని అన్నారు. ఇంతటి విశేషాలు కలిగిన తొలి సెంటర్ ను తెలంగాణాలో ప్రారంభించడం తమకెంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. మినర్వా కాఫీ షాప్, బ్రాడ్వేఫుడ్ స్టోర్స్ వంటి మేటి సంస్థలు పూణే గ్యాస్ సిస్టమ్స్ సేవల ద్వారా లబ్దిపొందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ఎక్సపీరియెన్స్ సెంటర్ చిన్నపాటి క్లౌడ్ కిచెన్ల నుండి భారీస్థాయీ ఉత్పత్తిదారుల వరకూ ప్రతి వాణిజ్యానికి లాభాన్ని స్థిరత్వాన్ని అందించగలిగే ఇంధన సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి దోహదపడుతుందన్నారు.




# ఎస్సార్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో టీజీఈ జేఏసీ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టీజీఈ జేఏసీ పిలుపుమేరకు 25 న ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీ మరియు సదస్సును జయప్రదం చేయాలని పోస్టర్ పాంప్లెట్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు మాట్లాడుతూ జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న అన్ని విషయాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ర్యాలీకి ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల నుండి పెద్ద ఎత్తున పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్ కళాశాల విద్య సంఘ బాధ్యులు కే కిరణ్ కుమార్ డాక్టర్ ఓంకార్ డాక్టర్ కరీం డాక్టర్ బి శ్రీనివాస్ డాక్టర్ కార్తీక్ డాక్టర్ చెంచురత్తయ్య డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ శ్రీనివాస సరీన్ డాక్టర్ అనిత కోటమ్మ బి వెంకటేశ్వర్లు డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ కవిత ఇంద్రాణి ధర్మయ్య టీఎన్జీవో బాధ్యులు రాజు ఏ దేవేందర్ విజయ్ శ్రీనివాస్ గెస్ట్ ఫ్యాకల్టీ సంఘ బాధ్యులు బి అప్పారావు అభిజిత్ డాక్టర్ వీరన్న డాక్టర్ శ్రీనివాసరావు కోటేశ్వరరావు అవుట్సోర్సింగ్ సంఘ తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, కుటుంబాలకు బాసటగా ఉండాలి

## యాదాద్రి భువనగిరి జిల్లాలో డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర చారిత్రకమైనది

## యువతను చైతన్యం చేసే యాత్రలు మరిన్ని చేయాలి

## జయరాజు, ప్రముఖ వాగ్గేయకారులు, ప్రజాకవి

## రామన్నపేటలో ముగిసిన జిల్లా వ్యాప్త సైకిల్ యాత్ర

రామన్నపేట అక్షిత ప్రతినిధి

యువత చెడు వ్యసనాలు వీడి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేస్తూ కుటుంబాలకు బాసటగా నిలవాలని ప్రముఖ వాగ్గేయకారులు ప్రజాకవి జయరాజు అన్నారు. ఆదివారం రామన్నపేట పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సభ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక మంది యువత నేడు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి కుటుంబాలకు భారంగా మారి అనేక ఇబ్బందుల పడుతూ బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటూ జీవితాన్ని తమ లక్ష్యం వైపు కాకుండా చెడు వ్యసనాల వైపు మళ్ళిస్తున్నారని సమాజాన్ని మార్చే బాధ్యత నేటితరం యువతని ఎలాంటి యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ గంజాయికి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకోవడం కుటుంబాలకు కంటి శోకం మిగిలించడం సమంజసం కాదని నేటి యువత సమాజ మార్పు కోసం మరో భగత్ సింగ్ చేగువేరాలు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం సమాజం మార్పు కోసం తమ వంతు పాత్ర నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో డివైఎఫ్ఐ చేసిన సైకిల్ యాత్ర చారిత్రకమైనదని ప్రభుత్వాలు చేయవలసిన పని డివైఎఫ్ఐ చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. అదేవిధంగా డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మందుల విప్లవ కుమార్ మాట్లాడుతూ సమాజ చరిత్రను తిరగరాసేది ఒక్క యువకులు మాత్రమే అని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి సమాజంలో దోషులుగా నిలవద్దని వారు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి నిర్మూల కోసం అనేక అవగాహన సదస్సులు భవిష్యత్తులో నిర్వహిస్తామని వారు అన్నారు. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ నియంత్రణ కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలకు యువతను సన్నద్ధం చేయడం కోసం ఇదే ఉత్సాహంతో జిల్లా వ్యాప్త యాత్రలు నిర్వహిస్తామని దీనికి యువత రాజకీయాలు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు యాత్ర సభ్యులు జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, శానకొండ రాము, బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, జోకు మహేష్, ఎండి సోహెల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్,మాజీ డివిజన్ కార్యదర్శి నీల అయిలయ్య, మాజీ మండల అధ్యక్షుడు మునికుంట్ల లెనిన్, నాయకులు కందుల హనుమంతు, బోడిగే వెంకటేష్, పోగుల ఉపేందర్, గుండాల ప్రసాద్, గంటెపాక శివ కుమార్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, భీంపాక ప్రశాంత్, మేడి ముకుంద, మేడి భాషయ్య, గుండాల అనిల్,వనం ఉపేందర్, గొరిగే సోములు, గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.







# హెూంగార్డుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని బండి సంజయ్ కి వినతి పత్రం...



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కి దేశంలో పనిచేస్తున్న హెూంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు సిఫార్సు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ప్రకాష్, కమిటీ సభ్యులు కిరణ్, పవన్ మరణించిన హెూంగార్డ్ కుటుంబ సభ్యులు నాగరాజు ,పాషా, ఇతరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు.

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :
సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కొరకు అధికారులు ప్రత్యేక దృష్టి కేటాయించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు .ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 93 దరఖాస్తులు అందజేశారని వీటిలో ఎక్కువగా భూ సమస్యలపై తాసిల్దారులకు వచ్చిన దరఖాస్తులు 38 ఉన్నాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వాటి వివరాలను శాఖల వారీగా అదనపు కలెక్టర్ చదివి వినిపించారు, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం (బ్రౌస్) భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ సొసైటీ వారు జిల్లాలోని 700 మంది టీబి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ 3000 ప్యాకెట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు చేతుల మీదుగా టీబి వ్యాధిగ్రస్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు బి ఎఫ్ సతీష్ కుమార్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిడబ్ల్యూ నరసింహారావు సి పి ఓ ఎల్ కిషన్ డి జి డి వో శంకర్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత డి సి ఓ పద్మజ వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి డిఎం మార్కెటింగ్ శర్మ కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ ట్రాఫిక్ ట్రైనింగ్స్ సెంటర్ ని సందర్శించిన రామగుండం ట్రాఫిక్ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ట్రైమింగ్స్ సెంటర్ ను రామగుండం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సోమవారం సందర్శించారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండడంతో, ఈ సెంటర్ నిర్వహణపై అధ్యయనం చేసేందుకు రామగుండం ట్రాఫిక్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించాల్సిన రికార్డులు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ఏ విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని మొదలైన అంశాలపై ట్రాఫిక్ ఏసిపి రామగుండం ట్రాఫిక్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఈ సెంటర్లో మందుబాబులకు నిర్వహించిన కౌన్సిలిను రామగుండం పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సత్యనారాయణ, హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్ తో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





# వయోవృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు, కోడలు..

**కొడుకు, కోడలు సమాజంలో ఉన్నత స్థానంలో ఉండి కూడా చట్టాలను గౌరవించని వైనం....**

**ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ దంపతులను మానసికంగా హింసిస్తున్న కొడుకు కోడలు పై చర్యలు తీసుకోవాలి**

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

కని, పెంచి, పెద్ద చేసి, పెళ్ళి కాగానే తల్లిదండ్రులను వదిలి వేసి వెళ్ళిపోయిన కొడుకు కోడలు, తన వాటాను వచ్చే ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్న సంఘటన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో



జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బండారు శ్రీనివాస్ రావు, తనని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల బాగోగులను ఏమాత్రం పట్టించుకోకుండా, వారికి ఎలాంటి జీవన భృతి ఇవ్వకుండా, తన వాటాకు వచ్చే ఆస్థిని పంచి ఇవ్వాలని తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్నట్లు, శ్రీనివాస్ రావు తల్లి, 70 సంవత్సరాల వృద్ధురాలైన బండారు కమలమ్మ సోమవారం భువనగిరి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. తన పెద్ద కోడలు బండారు జయశ్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్నారని, తాను ప్రభుత్వ చట్టాలను గౌరవించకుండా, వయోవృద్ధులైన మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నట్లు కమలమ్మ వినతి పత్రం లో పేర్కొన్నారు. భువనగిరి ఆర్డీవో వయోవృద్ధుల సంక్షేమ చట్టం - 2007 మరియు 2024 చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, వయోవృద్ధుల మైన మాకు న్యాయం చేయాలని వారు ఆర్డీవో ను కోరారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య జిల్లా



## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం రాయపర్తి మండలంలోని కొండూరు జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను, ఎంపీపీఎస్ కొండూరు పాఠశాలలో ఏ , ఐ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వ విద్యా రంగం సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు పాఠ్యాంశాలను బట్టిపట్టి నూరు శాతం మార్కులు సాధిస్తే తెలివైన వారు కాదన్నారు. అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులకు వ్యవసాయ రంగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో వరంగల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం, అంకితభావం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నట్లు చెప్పారు. అంతేగాక సర్కార్ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత, తాసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ నాయక్, ఎంపీఓ కూచన ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

వరంగల్, అక్షిత బ్యూరో:

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి
డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో శాఖల వారీగా 120 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 45 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 75 దరకాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# అంగన్వాడి టీచర్లకు పరిహారం చెల్లించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :**

గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన, కుటుంబ సర్వేనిర్వహించిన (బిఎల్ఓ)బూత్ లెవెల్ ఆఫీసర్లయిన అంగన్వాడి టీచర్లకు పరిహారం చెల్లించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఎన్నికలు జరిగి నెలలు గడిచిన అధికారులను కోరుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు. అదేవిధంగా కుటుంబ సర్వే నిర్వహిస్తే ఒకొక్కరికి పది వేల రూపాయల చొప్పున ఇస్తామని అధికారులు చెప్పారని ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శి ఐ. సైదమ్మ, నాయకులు శ్రీదేవి, అహ్మదీబెగం, పి.వరలక్ష్మి, ఏం. అరుణ, మంగమ్మ, స్వరాజ్యలు పాల్గొన్నారు.

# పసుపులేటి సత్యనారాయణ కి కాపు సంఘం నేతల ఘన నివాళులు

## -నివాళులర్పించిన ఆకుల గాంధీ పసుపులేటి దేవేందర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పసుపులేటి సత్యనారాయణ ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తుదిశ్వాస విడిచారు. మున్నూరు కాపు సంఘం నాయకులు సువర్ణాపురం లో పసుపులేటి సత్యనారాయణ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి దేవేందర్ నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు.ఈ సందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అనేక మంది విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దిన సత్యనారాయణ మనల్ని వదిలి వెళ్లి పోవడం చాలా బాధాకరం అని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన కాపు సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు తోట వీరభద్రం గుండపునేని నరసింహారావు పసుపులేటి వెంకట్ గుండ్లపల్లి శేషగిరిరావు పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. గత నెల మార్చిలో మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగిన 18వ జాతీయ పోలీస్ షూటింగ్ (స్పోర్ట్స్) ఛాంపియన్ షిప్ లో తెలంగాణ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించి మూడు వందల మీటర్ల మహిళా జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సుబేదారి ఏఎస్ఐ సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు కాలంలో ఈ క్రీడలో రాణించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని పోలీస్ కమిషనర్ సువర్ణకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదరపు డిసిపి రవి పాల్గొన్నారు.

# మే డే పోస్టర్లు ఆవిష్కరణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సాగర్ రోడ్ లో గల లైట్ మోటార్స్ వెహికల్ కార్మికులతో కలిసి మే డే వాల్ పోస్టర్లు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగనాయక్ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న లైట్ మోటార్స్ వెహికల్ కోశాధికారి వెంకన్న? వర్కింగ్ ప్రెసిడెంట్ గోప జానయ్య? చోటు, ఉపాధ్యక్షులు షఫీ? శ్రీనివాసరాజు సురేష్? ఎర్రబోయిన శీను? హాజీ, రఫీ పోస్టర్ని విడుదల చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో మే డే ని ఘనంగా నిర్వహించాలన్నారు. 139వ మే డే ను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకునే వారికి ఘన నివాళులర్పించాలని వారన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలంటే పాలనను అంతం చేయాలి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రాథమిక హక్కులను కాపాడుకుం దామని వారన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ గ్రాటూవిటీ బోనస్ పెన్షన్ చట్టాలను అమలు చేయాలని కోరారు. హమాలీ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని 30 వేల సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి. బ్యాంకులను విలీనం చేయాలని గ్రామపంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్స్ వేతనాలు సవరించి జడ్పి నిధుల నుండి నేరుగా 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని కోరారు. కార్మికులందరూ ఒక తాటి పైకి పై కొచ్చి డిమాండ్స్ ని ప్రజా పోరాటాలూ చేసి సాధించుకోవాలని వారన్నారు.

# సబ్ కలెక్టరేట్‌కు రంగుల కల

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ స్థాయికి తగ్గట్టు కలర్ ఫుల్ గా మారింది. రెవిన్యూ డివిజన్ కు గ్రూప్ ఒన్ అధికారి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉన్నప్పటికీ కార్యాలయ రూపు రేఖలు పూర్తిగా మారాయి. 1973 నుండి రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు అయిన అనంతరం ప్రస్తుత భవనంలోనే ఒక వైపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఉండగా మరో రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఉండేది. 1980 మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు పక్కా భవన నిర్మాణం అనంతరం భవనమంతా రెవిన్యూ డివిజన్ కార్యాలయం కిందే ఉంది. 50 సంవత్సరాల్లో ఆర్డీఓలుగా పని చేసిన వారిలో ఒకరిద్దరు తప్ప ఆర్డీఓ ఛాంబర్ తప్ప ఏవీ మార్పులు చేర్పులు చేయలేదు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కు ఐఎఎస్ స్థాయి అధికారి సబ్ కలెక్టర్ గా రావడం సమూల మార్పులు జరిగాయి. భవనం రూపు రేఖలు బయటి నుండి కాకుండా లోపల కూడా మారిపోయాయి. సబ్ కలెక్టరేట్ ప్రహరీ గోడలు సందేశాత్మక రంగుల మాయమైన కళారూపాలు దర్శనమిస్తున్నాయి. దేశ, గ్రామీణ సంస్కృతి ఉట్టి పడేలా మోడరన్ వర్లి కళారూపాలను మహారాష్ట్రకు చెందిన కళాకారులు చిత్రీకరించారు. దేశ సమగ్రత, సమైక్యత, మతసామరస్యం చాటే హిందూ ముస్లిం సిక్కు ఈసాయి భాయి భాయి, గ్రామీణ ప్రాంతాలలో పంట నుండి వంట వరకు గ్రామీణుల జీవన విధానం ఇలా అనేక కళారూపాలు దర్శనమిస్తున్నాయి. భవనం విషయానికొస్తే వాస్తు పరంగా సబ్ కలెక్టర్ ఛాంబర్ ఏర్పాటు ఆ ఛాంబర్కే కాకుండా కార్యాలయంలోని అన్ని విభాగాల్లో ఎయిర్ కండిషనర్ల ఏర్పాటు చేశారు. రాత్రి వేళ విద్యుత్ పాల బుగ్గల మధ్య కార్యాలయం దేదీప్యమానంగా వెలిగి పోతుంది. ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో నిర్వహించడం, గురువారం కాకుండా సీనియర్ సిటిజన్ల బాధలు విని పరిష్కరి చడం జరుగుతుంది. ప్రజలు మిర్యాలగూడ డివిజన్ జిల్లా కావాలని కోరుకోగా అదేవిధంగా ఉప జిల్లా స్థాయి ప్రభుత్వం ఇవ్వకున్న ఆ స్థాయిలో ఉండటం గమనార్హం. జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు పోకుండా మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ స్థాయిలో పరిష్కరింప బడుతుండటంతో కొంత వరకు మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు.







